పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# పెన్‌పవర్ వార్తకు స్పందన


పెన్ పవర్
మురికి కూపం
దుర్గంధ భరితం
దోమలు బాబోయ్ దోమలు
అధికారుల అనాలోచిత నిర్మాణాలు
పనుల జాప్యంతో అవస్థలు పడుతున్న ప్రజలు
13 వ వార్డు లో నత్త నడక న అభివృద్ధి పనులు



## మురికి కూపం దుర్గంధ భరితం
## దోమలు బాబోయ్ దోమలు
### చెత్త తొలగించి దోమల మందు పిచికారి చేసిన సిబ్బంది

**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 23**

విశాఖ తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు అంబేద్కర్ నగర్,లక్ష్మీ నగర్ ప్రధాన కాలువ"మురికి కూపం దుర్గంధ భరితం దోమలు బాబోయ్ దోమలు". పెన్ పవర్ వార్తకు స్పందించిన జీవీఎంసీ మలేరియా విభాగం సూపర్వైజర్ కృష్ణమూర్తి. 12 13 వార్డుల సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు. 12,13 సచివాలయ సానిటరీ కార్యదర్శులు అబ్దుల్. యాసిన్. నాగేశ్వరరావులు తమ సిబ్బందితో దోమల నివారణకు మందును పిచ్చికారి చేసి ఆయిల్ బాల్స్ ను వదిలిపెట్టారు. అనంతరం పారిశుద్ధ కార్మికులు కాలువలో పేరుకుపోయిన చెత్తను మురుగును తొలగించారు. ఈ సందర్భంగా సానిటరీ తరువాయి 4లో..



# వరదలతో కొట్టుకుపోయిన బుంగాపుట్టు, చుట్టుగోంది, కోడగూడ కల్వర్టులు

### రహదారులు లేక స్తంభించిన జనజీవనం
### తక్షణమే కల్వర్టులు నిర్మించాలని పంచాయతీ సర్పంచ్ జర్రెల నవీన డిమాండ్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 23.**

మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కల్వర్టులు రోడ్లు కొట్టుకుపోతున్నాయి. ముంచంగిపుట్టు మండలం అత్యంత మారుమూల బుంగాపుట్టు పంచాయతీ, చుట్టుగోంది, కోడగూడ, బుంగాపుట్టు గ్రామాలలో గల 4



# తరాలు మారుతున్న సరైన రహదారికి నోచుకోని అంజలిశనివారం రహదారి

### రాష్ట్రంలోనే సిపిఐ పార్టీ విజయం సాధించిన ఏకైక పంచాయతీ సర్పంచ్ రాజబాబు...

**చింతపల్లిజులై 23 పెన్ పవర్**

తరాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మారుతున్నా, అంజలి శనివారం పంచాయతీ రహదారి వ్యవస్థ లో మార్పు రావడం లేదని సిపిఐ పార్టీకి చెందిన ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజులతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం పంచాయతీ చరిత్ర కలిగిన పంచాయతీ అన్నారు. ఎంతోమంది పాలకులు, అధికారులు, తరాలు మారిన తమ పంచాయితీకి సరైన రహదారి నిర్మాణం చేపట్టలేకపోయారన్నారు. విజయం సాధించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నామని ప్రకటనలు గుప్పించడం తప్ప పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణానికి ఏ ఒక్కరూ కృషి చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో బిజెపి, తెదేపా, కాంగ్రెస్, వైకాపాలు పరిపాలన సాగించినప్పటికీ తమ పంచాయతీలో సర్పంచ్ స్థానాన్ని సిపిఐ పార్టీ దక్కించుకుని చరిత్రలో నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో తమ ప్రభుత్వం లేనందున మిగిలిన పార్టీలన్నీ ఈ రహదారి నిర్మాణం విషయంలో మీనమేసాలు లెక్కిస్తున్నాయన్నరు. ఎంపీ, ఎమ్మెల్యే వంటి సార్వత్రిక ఎన్నికలలోనూ తమ పంచాయితీ ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని పాలకులు విస్మరిస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు పూర్తి కావస్తున్నా తమ పంచాయితీకి చెందిన ప్రధాన రహదారి పూర్తి కాలేదంటే పాలకుల పనితీరును ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలోనే గాక మిగిలిన కాలాల్లోనూ రహదారి సమస్యతో తమ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి అంజలి శనివారం పంచాయతీ ప్రధాన రహదారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి

**కేంద్ర బడ్జెట్ పై తెలుగు శక్తి హర్షం**
**అమరావతి ఇదే ఆర్థిక సంవత్సరం**
**రూ 15 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పడం శుభ పరిణామం**
**పోలవరం నిర్మాణానికి, పారిశ్రామిక ప్రగతికి,**
**మౌలిక వసతులు కల్పనతో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి**
**ఏ ముఖం పెట్టుకుని ఢిల్లీకి వెళ్తావు జగన్..?**
**ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర పరువు తీయవద్దని జగన్ కు తెలుగు శక్తి హితవు**
**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 23**

విశాఖపట్నం: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యం లోనే మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశా రు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూటమి మంచి రోజు లు వచ్చా యని.. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల సాయం అందిస్తామని ప్రకటించ డం.. అది కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే కేటాయిస్తామని ప్రకటించడం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించడం అత్యంత కీలకమైన పరిణామం అన్నారు. జీవనాడి.. పోలవరం నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు సహకారం అందిస్తా మని ప్రకటించడం, రాష్ట్రంలో నిరుద్యోగ యువ తకు దారిచూపే విధంగా పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని వెల్లడించడం శుభపరిణామం అన్నారు. అంతే కాకుండా వెనకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన అభివృద్ధి నిధులను విడుదల చేస్తామని ప్రకటిం చడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మార్గం సుగమం అయిందన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా నీటిపారుదల, విద్యుత్తు సరఫరా, రహదారుల నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందని ప్రకటించడం పట్ల కూడా హర్షం వ్యక్తం చేశారు.ఏ ముఖం పెట్టుకుని ఢిల్లీకి వెళ్తావు తరువాయి 4లో..

# ప్రథమ ప్రసంగం లోనే పలు సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన

**దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్**
**రోడ్లు, యు.జీ.డి వ్యవస్థను గత ప్రభుత్వం సర్వనాశనం చేసింది**
**డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి**
**యు.జీ.డి పనులపై సమీక్ష నిర్వహించాలి**



**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 23**

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు ,దక్షిణ నియో జకవర్గం శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ తొలి ప్రసంగంలోనే నగర పరిధికి సంబంధించిన, దక్షి ణ నియోజకవర్గానికి తరువాయి 4లో..

### రోడ్డు, వంతెన సదుపాయం ఉండి సకాలంలో ఆసుపత్రికి తరలించి ఉంటే
# ఆ శిశువు మరణించేది కాదు

**పురిటి నొప్పులతో గర్భిణి అవస్థలకు 108 వెళ్ళే మార్గంలేకే గత్యాంతరం లేక ప్రైవేటు జీపును ఆశ్రయం.**
**మారూముల ప్రాంతాలలో రోడ్లు, వంతెనలు, బ్రిడ్జిలు సకాలంలో నిర్మాణాల చేపట్టాలి.**
**ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ స్పందించాలి**
**ఆదివాసి గిరిజన మహిళ సంఘం ఐద్వా మండల అధ్యక్షురాలు ఈశ్వరి, కార్యదర్శి విజయ.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 23.**

రోడ్డు, వంతెన సౌకర్యం లేకపోవటంతోనే సకాలంలో ఆసుపత్రికి తరలించ లేని స్థితి ఏర్పడిందని, ఆ సౌకర్యాలు ఉండి ఉంటే ఆసుపత్రుల్లో 108 ద్వారా చేర్చి శిశువు ప్రాణం కాపాడేవారని, మారుమూల ప్రాంతాలలో రోడ్లతో పాటు బ్రిడ్జిలు, వంతెనల నిర్మాణాలు తక్షణమే చేపట్టాలని ముంచంగిపుట్టు మండల గిరిజన సంఘం ఐద్వా మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి, కార్యదర్శి విజయ ప్రభుత్వంపై మండి పడ్డారు. మంగళవారం పాత్రికేయులతో వారు మాట్లాడుతూ తెలిపిన వివరాల ప్రకారం...అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, అత్యంత మారుమూల లక్ష్మీపురం పంచాయతీ, కొడాపుట్టు గ్రామానికి చెందిన కొర్ర సొన్నాయ్ (25) అను గర్భిణి స్త్రీ పురిటి నొప్పులతో బాధపడుతు పాడేరు ఆసుపత్రిలో చేర్పించగా సీజరింగ్ చేసి చనిపోయిన శిశువును తీశారని, సకాలంలో ఆసుపత్రికి తరలించి ఉంటే బిడ్డ ప్రాణాలను తరువాయి 4లో..

# సీలేరు పంచాయతీలో బియ్యం పంపిణీ అవకతవకలపై విచారణ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరు పంచాయతీలో బియ్యం పంపిణీ అవకతవకలపై పత్రికల్లో వార్తలకు అధికారులు స్పందించి విచారణ చేపడుతున్నారు. పెన్ పవర్ పత్రికలో "సీలేరు పంచాయతీలో బియ్యం పంపిణీలో అవకతవకలపై విచారణ చేపట్టాలి" తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

# పెన్‌పవర్ వార్తకు స్పందన



ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద పారిశుద్ధ కార్మికులు చెత్తను సేకరిస్తున్న ప్రజలు చెత్తను కాలువలో వేయడం సరికాదని కాలువలలో చెత్త వేయడం వలన దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యనికి గురిఅవుతున్న ప్రజలు తమ ప్రవర్తన మానుకోపోవడం ఇతరులకు ఇబ్బంది కరంగా ఉంటుం దని, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజల్లో మార్పు రాకపోవడం సరికాదని, ప్రతి ఇంటికి వస్తున్న కార్మికులకు చెత్తలను విదిగా అందజేయాలని పారిశుద్ధ కార్మికులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## వరదలతో కొట్టుకుపోయిన బుంగాపుట్టు, చుట్టుగోంది, కోడగూడ కల్వర్టులు





కల్వర్టులు భారీ వర్షాలకు వరద ఉధృతికి కొట్టుకుపోయాయని బుంగాపుట్టు పంచాయతీ సర్పంచ్ జర్రెల నవీన పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బుంగాపుట్టు, చుట్టుగోంది, కోడాగూడ గ్రామాల కల్వర్టులు వరదలతో కొట్టుకుపోయాయని, బుంగాపుట్టు నుండి చుట్టుగోంది వరకు ఉన్న మూడు కల్వర్టులు వర్షాల ప్రభావంతో వరద ఉధృతితో కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించి పోయిందన్నారు. ఆ గ్రామ సరిహద్దు ప్రజలు సుమారు 400 కుటుంబాలు ఆసుపత్రికి వెళ్లాలన్న, నిత్యావసర సరుకుల కొరకు మండల కేంద్రానికి వెళ్లాలన్న తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. వెంటనే కల్వర్టులు నిర్మించాలని పంచాయతీ సర్పంచ్ జర్రేల నవీన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మించిన గుత్తేదారులకు కల్వర్టు నిర్మాణం కొరకు సంప్రదించగా గత సంవత్సరమే వరదకు కొట్టుకుపోయినప్పుడు మరమ్మత్తులు చేపట్టామని దానికి సంబంధించిన నిధులేమి లేవని, ప్రభుత్వం ఏమైనా మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయిస్తే కల్వర్టుల నిర్మాణాలు చేపడతామన్నారు. కల్వర్టుల విషయమై ముంచంగిపుట్టు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశామని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుంగాపుట్టు పంచాయితీ ఉపసర్పంచ్ కొర్ర సీతారాం, వార్డ్ మెంబర్ గోపాల్, పంచాయతీ సర్పంచ్ భర్త జర్రెల సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు, వంతెన సదుపాయం ఉండి సకాలంలో ఆసుపత్రికి తరలించి ఉంటే

## ఆ శిశువు మరణించేది కాదు

రక్షించే వారన్నారు. నిండు గర్భిణి గత శుక్రవారం అర్ధ రాత్రి నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు పురిటి నొప్పులతో బాధపడుతూ అకాల వర్షాలకు జలదిగ్బంధమై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొందన్నారు. గత్యంతరం లేక ఆమె భర్త నాగేశ్వరరావు పక్క గ్రామం నుండి ప్రైవేటు జీపు కిరాయికి తెచ్చి ఆదివారం మధ్యాహ్నం ఒరిస్సా రాష్ట్రమైన బెజ్జంగి గ్రామం మీదుగా సుమారు 70 కిలోమీటర్ల ప్రయాణం చేసి ముంచంగిపుట్టు సిహెచ్ సీ లో కాన్పు కు తీసుకు వచ్చారని, వైద్యాధికారులు ఆమెను పరీక్షించిన తరువాత ప్రాణాపాయంతో ఉందని నిర్ధారించి పాడేరు జిల్లా ఆసుపత్రికి ప్రభుత్వ అంబులెన్స్ ద్వారా తరలించారన్నారు. పాడేరు జిల్లా వైద్యశాలలో విధుల్లో ఉన్న వైద్యులు ఆమెను వైద్య సేవలు అందిస్తూ ఆదివారం రాత్రి మృతి చెందిన శిశువును ఆపరేషన్ చేసి తీశారనీ ఆమె తెలిపారు. భర్త అప్రమత్తమై వాగులు వంకలు పొంగిపొర్లు తున్నప్పటికీ ప్రాణాపాయాన్ని గుర్తించి ఆసుపత్రికి తీసుకెళ్లడం వల్ల శిశువు మృతి చెందినప్పటికీ భార్య ప్రాణాలు కాపాడుకున్నారని ఆమే తెలిపారు. మత శిశు మరణాలు ఆదివాసి గిరిజన ప్రాంతంలో అత్యధికంగా పెరుగుతున్నాయని వాటికి కారణం రోడ్డు నిర్మాణాలకు గుత్తేదారుల నిర్లక్ష్యం తో పాటు బ్రిడ్జిలు, వంతెనలు సకాలంలో నిర్మాణాలు చేయకపోవడం వల్లే మృతుల సంఖ్య పెరుగుతోందని ప్రభుత్వంపై విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు స్పందించి రోడ్లు , బ్రిడ్జిలు ,వంతెనలు నిర్మాణ పనులు వేగవంతం చేసి ఆదివాసి గిరిజన ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కమిటీ సభ్యులు గొల్లోరి లక్ష్మి, గొల్లోరి రాధమ్మ ,గొల్లోరి బుజ్జి పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి




జగన్,2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టిం చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పిం చి నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విమర్శించా రు. 23 మంది ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం మెడలో వంచడం కాదు కదా జగన్ అండ్ కో ప్రశ్నించ లేక పోయిందన్నారు. 2024 ఎన్నిక లలో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడంతో ఆంధ్రప్రదేశ్ దశ దిశ మారిందన్నారు. చివరికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం అత్యంత సానుకూలంగా స్పందిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడుకు అనుభవం, భారతీయ జనతా పార్టీతో సత్సంబంధాల కారణంగా రాష్ట్రం మళ్ళీ ప్రగతి పట్టాలపై ప్రయాణం సాగిస్తుంద న్నారు. జగన్మోహన్ రెడ్డి ని ప్రజలు దారుణంగా ఛీకొట్టినప్పటికీ ఏదో హడావుడి చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో నిరసనకు అనుమతి ఇవ్వకపోవడంతో ఫోటో ఎగ్జిబిషన్ పేరుతో ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర పరువు తీయవద్దని జగన్ కు బి.వి.రామ్ హితవు పలికారు.

## సీలేరు పంచాయతీలో బియ్యం పంపిణీ అవకతవకలపై విచారణ



పెన్ పవర్

శ్రదప భాదప సమత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి వారి జన్మ

సీలేరు పంచాయతీలో బియ్యం పంపిణీలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

అధికారులపై చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 22

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు పంచాయతీలో పంపిణీ జరుగుతున్న ఇంటింటికి రేషన్ బియ్యం సరఫరా సక్రమంగా జరగటం లేదని సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఆయన ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.గత నవంబర్ 2023 నుండి 2024 జులై వరకు పంపిణీ విషయంలో సక్రమంగా ప్రజలకు రేషన్ పంపిణీ జరగలేదని ఆయన తెలిపారు. మేము జిసిసి సేల్స్ వారిని అలాగే ఎండియూ ఆపరేటర్ వీరి ఇరువురిని రేషన్ పంపిణీ పూర్తిస్థాయిలో ఎందుకు జరగలేదని అడగగా జిసిసి వారు ఎండియు పంపిణీ చేసే వారి పైన, మరియు ఎండియు వారిని అడగగా జిసిసి వారిపై తగు కారణాలు చెబుతూ దాటవేస్తున్నారు. సీలేరు గ్రామపంచాయతీ పరిధిలో సుమారు ఒక వెయ్యి రెండు రేషన్ కార్డులు ఉన్నాయి. వాటికి గాను 666 మందికి మాత్రమే బియ్యం పంపిణీ చేశారు. మిగిలిన 336 మందికి గత రెండు నెలల్లో లబ్దిదారులకు రేషన్ పంపిణీ జరగలేదు. ఈ విషయమై పూర్తి విచారణ జరిపి వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా ఆగస్టు 1వ తేదీ నుండి రేషన్ బియ్యం తో పాటు ప్రభుత్వం సరఫరా చేసిన అన్ని సరుకులు మా పంచాయతీ ప్రజలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బియ్యం పంపిణీలో అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి పేద గిరిజన కుటుంబాల వారికి న్యాయం చేకూర్చాలని కలెక్టర్కు సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో విజ్ఞప్తి చేశారు.

epaperpenpower.in
23 Jul 2024 - Page 6

అని ప్రచురించిన కథనానికి స్పందించిన జీసిసి అధికారులు సీలేరు వెళ్లి సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో తో మాట్లాడారు. సీలేరు పంచాయతీకి పూర్తిస్థాయి స్టాక్ ఇకమీదట పంపిస్తామని, మొత్తం సీబీ క్లియర్ చేస్తామని ఇకమీదట ఎటువంటి అవకతవకలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడతామని జీకే వీధి జిసిసి మేనేజర్ డివి ప్రకాష్ తెలిపారని సర్పంచ్ దుర్జో మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి జీసిసి మేనేజర్ డివి ప్రకాష్ ,సీలేరు గ్రామపంచాయతీ పెద్దలతో పాటు జీసీసీ అకౌంటెంట్ కుడుముల రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధమ ప్రసంగం లోనే పలు సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన

సంబంధించిన పలు అం శాలను అసెంబ్లీలో ప్రస్తావించారు. గత ప్రభుత్వ కాలంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేసిందని, వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా యూజీ డి సమక్ష నిర్వహించాలని పురపాలక శాఖ మంత్రి ని కోరారు .వర్షాకాలం రావడంతో దక్షిణ నియోజకవర్గం లో డ్రైనేజీ సమస్యలు పునరా వృతం అవుతున్నాయని ఈ సందర్భం గా తెలి యజేశారు. చిన్న చిన్న వర్షాలకి దక్షిణ నియోజ కవర్గంలో చాలా ప్రాంతాలు మునిగి పోతున్నా యని , డ్రైనేజీ వ్యవస్థను ఆధునిక రించాలని ఈ సందర్భంగా కోరారు.

## కురుపాం నియోజకవర్గ ప్రధాన సమస్యలను మంత్రులు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

### సానుకూలంగా స్పందించారు అనీ తెలిపిన ఎమ్మెల్యే : తోయక జగదీశ్వరి





**కురుపాం పెన్ పవర్ జూలై 23**

కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అసెంబ్లీ సమావేశాలు కు హాజరు అయిన సందర్భం లో నియోజక వర్గ ప్రధాన సమస్యలు ను కావాల్సిన నిధులు కొరకు పలువురు మంత్రులు ను కలిసి చర్చించారు.. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాలు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నీ కలిసి కురుపాం నియోజకవర్గంలోని రోడ్లకు సంబంధించి నిధులు కేటాయించాలి అని,కొన్ని కొన్ని రోడ్డు లు అధ్వాణ పరిస్థితికి తయారయ్యింది అని మంత్రి కు వివరించారు వెంటనే మంత్రి స్పందిస్తూ చంద్రబాబు నాయుడు కు మీరు అంటే అమితమైన అభిమానమని మిమ్మల్ని మీ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని తెలిపారు.కురుపాం నియోజకవర్గంలోనిరోడ్లకు సంబంధించినఏవైతే పెండింగ్ ఉన్నాయోవాటిని తక్షణమేపరిష్కరిస్తారని హామీ ఇచ్చారు అని ఆమె తెలిపారు అలాగే ఇరిగేషన్ మంత్రి ను కలిసి రావాడ గుమ్మడి గడ్డ అనుసంధానం, తోటపల్లి ఆధునీకరణ కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది అని నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులకు నిధులు మంజూరు చేయాలని ఫైనాన్స్ మినిస్టర్ ని కోరడం అయింది అని ఆమె తెలిపారు.

## నేడు పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్ /గూడెం

**కొత్తవీధి,పాడేరు,పెన్ పవర్ జూలై 23**



అల్లూరి సీతారామరాజుజిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఈనెల 24వ తేదీన అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ .దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు సెలవు అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులను తల్లిదండ్రులు బయటకు పంపించకూడదని చెప్పారు. అదేవిధంగా ప్రజలు గెడ్డలు, వాగులు దాటి ప్రయాణించ కూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు.

## రేషన్ దుకాణం వద్ద వరద నీరు

### సర్పంచ్ చొరవతో మోటార్లతో నీటి తొలగింపు



**చింతపల్లి జులై 23 పెన్ పవర్**

ఎడ తెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు, మరుగు కాలువలే కాకుండా నివాస గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలలో సైతం వర్షపు నీరు చేరడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని పెదబరడ పంచాయతీ లోతుగడ్డ జంక్షన్ గ్రామంలో జిసిసి రేషన్ డిపో వద్ద వర్షపు నీరు నిల్వ ఉండిపోవడంతో పాటు ఆ పరిసర ఇళ్లలోకి కూడా వర్షపు నీరు చేరడంతో ఆ గృహాలలో ఉంటున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం నాడు వారపు సంత కావడంతో రేషన్ దుకాణానికి నిత్యవసరాలకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడసాగారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సమీడి గోపాల్, పంచాయతీ సెక్రెటరీ పూర్ణచందర్ అలాగే గ్రామస్తుల సహాయంతో మంగళవారం కాస్త వర్ష ప్రభావం తగ్గడంతో ట్రాక్టర్ ఇంజన్ సహాయంతో జిసిసి రేషన్ డిపో వద్ద నిలువ ఉండిన నీటిని పైపుల ద్వారా కాలువలోకి తోడించారు. సమస్య పరిష్కారాన్ని కృషి చేసిన సర్పంచ్ ను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సంపరి నాగరాజు, మెంబర్ సత్యవతి, పిండి రమణ, రాజు, ఉప్పరి రవణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ విశాఖ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.సంపత్ కుమార్



**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 23**

గ్రేటర్ విశాఖ నూతన మున్సిపల్ కమిషనర్ గా నియమించి న పి.సంపత్ కుమార్ మంగళవా రం జీవీఎంసీ కార్యాలయంలో పదవీ బాధ్యత లు స్వీకరించారు. కమిషనర్ కు జీ.వీ.ఎం.సీ అధికారులు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలి కారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన సంపత్ కుమార్ ని ప్రభుత్వం తాజా బదిలీల్లో గ్రేటర్ విశాఖ కమిషనర్ నియమిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తామని తెలి పారు విశాఖలొ ప్రజల సమస్యలపై అధ్యయ నం చేసి పూర్తీ స్థాయిలో పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని గ్రేటర్ విశాఖ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సం పత్ కుమార్ అన్నారు జీ.వీ.ఎం.సీ కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఎ సమస్య వచ్చిన అందుబాటులొ వుంటానని అని అన్నారు మీడియా ప్రజాప్రతినిధులతో మమేకమై ప్రజలకూ అండగా ఉంటామని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఈ సందర్భంగా దన్యవాదాలు తెలిపారు.

## జీవీఎంసీ నూతన కమిషనర్ను కలిసిన బెహరా భాస్కరరావు



**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 23**

నూతనంగా నియమితులైన జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ ని వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయనాతో పాటు 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబు హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా మజ్జి గైరమ్మకు ప్రత్యేక పూజలు



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 23**

మా ప్రియతమ నేత జననేత, హెట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా గోపాలపట్నం, ఇందిరానగర్ శ్రీ మోదుకొండమ్మ ఆలయ కమిటీ సభ్యులు తమ మొక్కను రాయగడలో కొలువై ఉన్న శ్రీ మజ్జి గైరమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకు న్నారు. ఈ యాత్రలో కె.వి. బాలసుబ్రమణ్యం, ప్రకాష్, నానే పెల్లి జయ శంకర్, సత్తిబాబు, గండేపల్లి కుమార్, ఈశ్వరరావు డి రాము మరియు ఆలయ కమిటీ సభ్యులు మహిళా సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఉద్యమకారుల జయంతి వేడుకలు

**అరకులోయ పెన్ పవర్ 23**

అరకులోయ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకులోయ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్ , చంద్రశేఖర్ అజాద్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపల్ భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు కళాశాల అధ్యాపకుల బృందం, విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా అధ్యాపకుల బృందం కలిసి బాల గంగాధర్ తిలక్, ఆజాద్ చిత్రపటాలకు పూలమాలవేసి వారి స్మృతికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో తిలక్ ఆజాద్ సేవలు మరువలేని అన్నారు. చరిత్ర అధ్యాపకురాలు వై విజయలక్ష్మి మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మ హక్కు దానిని సాధించి తీరుతాను అన్న తిలక్, తన ప్రాణాన్ని సైతం స్వతంత్ర ఉద్యమానికి అంకితం ఇచ్చిన అజాద్ లాంటి స్వతంత్ర సమరయోధులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఆర్ట్స్ విభాగ అధిపతి పి.నాగబాబు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమ చరిత్రలో తిలక్ ,ఆజాద్ పోషించిన పాత్ర చాలా గొప్పది అన్నారు, ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్పరాజు అధ్యాపకులకు ఎల్ఎంఎస్ గణేష్ , ఎం అనిత కుమారి, ఎస్ రాజు బి లచ్చన్న ఎస్ అప్పారావు, ఎస్ సునీల్ బొదనేతర సిబ్బంది ఎస్ వెంకటరమణ పి ప్రవీణ్ ఆర్ట్స్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను..

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై**

సబ్బవరం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. ఈరోజు జిల్లా ఎస్పి ఎం.దీపిక సబ్బవరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషను ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషను ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. స్టేషన్ రిసెప్షన్ పుస్తకం మెయింటైన్ చేయాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు, అక్రమ రవాణా కారకులైన ప్రధాన వ్యక్తులను గుర్తించి, అరెస్టు చేయాలన్నారు.



స్టేషను పరిధిలో గతంలో పట్టుబడిన గంజాయి కేసుల సీడీ ఫైల్స్ మరియు తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని సూచనలు ఇచ్చారు. విజిబుల్ పోలీసింగ్



చేయాలని, నేర నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, సబ్బవరం ఇన్స్పెక్టర్ పి.రమణ మరియు స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

# పనసలో గృహాలలో విరిగిపడిన భారీ వృక్షం







**ధ్వంసమైన మూడు ఇళ్ళులు నిలువ నీడలేని మూడు కుటుంబాలు, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు. చెట్టు పడి గృహాలు ధ్వంసమైన కుటుంబాలను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి. వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కీ.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 23**

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు భారీ వృక్షం గృహాలపై పడటంతో మూడు ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఉండడానికి నిలువ నీడ లేక మరొకరి ఇళ్లలో మూడు కుటుంబాలు కూడ తలదాచుకునే పరిస్థితి ఆ గ్రామంలో నెలకొంది. వివరాలోకెళ్ళితే అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం, అత్యంత మారుమూల వనుగుమ్మ పంచాయతీ, పనస గ్రామంలో వర్షాల వల్ల గ్రామ మధ్యన రచ్చబండ దగ్గర భారీ వృక్షం మూడు ఇండ్లపైకి విరిగిపడటంతో ఆ మూడు ఇల్లులు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కీ తెలిపారు. మంగళవారం పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ పనస గ్రామంలో ఉడేలు మహాదేవ్, కిరసాని రొయిల, కిరసాని దన్ మొత్తి అను వారి ఇండ్లపైన భారీ వృక్షం పడిందని దానివల్ల మూడు కుటుంబాలు ఉండడానికి ఇల్లు లేక నిరాశ్రయులు అయ్యారని వెంటనే ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేని వర్షాలు వల్ల ఆ కుటుంబాల ఇంటి సామాగ్రి మొత్తం ధ్వంసం అయ్యాయని, పక్క ఇంట్లో తల దాల్చుకుని బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ జరిగిన సంఘటన ను మండల రెవిన్యూ సిబ్బందికి సమాచారం అందించి వారి యొక్క వివరాలను తెలియజేశామని ఆమె తెలిపారు. ఉండడానికి ఇల్లు లేక దయానియస్థితిలో ఉంటున్న ఆ మూడు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు మాట్లాడుతూ ఉండడానికి ఇల్లు లేక పక్కవారి ఇంట్లో తల దాల్చుకోవాల్సి వస్తుందని, తమను ప్రభుత్వ ఆదుకోవాలని కన్నీటి పర్యంతం అయ్యారు.

# ప్రభుత్వ చెరువులు, గెడ్డపారంబోకు భూముల ఆక్రమ దారులపై చర్యలు తీసుకోవాలి...

**పి.ఓ.టి యాక్ట్ ను పగడ్బందీగా అమలు చేయాలి.....**

**చెరువుల పరిరక్షణ సమితి అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ లాలం వెంకటరమణారావు......**



**నాతవరం పెన్ పవర్( జూలై 23)**

ప్రభుత్వ చెరువులు,గెడ్డా పోరంబోకు భూముల ఆక్రమ దారులపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని చెరువుల పరిరక్షణ సమితి అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ లాలం వెంకటరమణారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నాతవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా చెరువులు పరిరక్షణ సమితి అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ లాలం వెంకటరమణారావు మాట్లాడుతూ పి ఓ టి యాక్ట్ ను పగడ్బందీగా అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.అంతేకాకుండా గత కొన్నేళ్లుగా భూ బకాసురులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇంకా అనేక మంది చెరువులు, గెడ్డా పోరం బోకు భూములు,భూ దాన ఉద్యంలో ఇచ్చిన భూములు,వక్షబోర్డు భూములు,దేవాదాయ భూములు,ఇంకా అనాధీనం భూములు,గయ్యాళి భూములు,ఇలాంటి ప్రభుత్వ నిషేధిత జాబితాలో గ్రామ,మండల,జిల్లాలో ఉన్న భూములకు సంబంధించిన అన్ని సర్వే నెంబర్లను రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా సంబంధిత అధికారుల సహాకారంతో గుర్తించి ఇప్పటికే ఆక్రమించిన ప్రభుత్వ భూములన్నీ వెనక్కి తీసుకుని ఆక్రమించిన భూ కబ్జాదారుపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఆయన అన్నారు.అదే విధంగా పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవడం ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. %ఆ.ం.ఊ%.యాక్ట్ ప్రివిషన్ ఆఫ్ ట్రాన్ఫుర్ 1977 వ సంవత్సరంలో ప్రభుత్వ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన వ్యాఖ్యానించారు.ముఖ్యంగా చెరువుల పరిరక్షణ సంఘంలో మంచి మనసున్న వారు,న్యాయం కోసం, పర్యావరణం కాపాడుకోవడం కోసం,ఆసక్తిగా పనిచేసే వారు వస్తే వారికి చెరువుల పరిరక్షణ సంఘంలో సముచిత స్థానం కల్పించి,వారిని గౌరవంగా చూసూకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళమిచ్చిన భక్తులు

**సింహాచలం, పెన్ పవర్, జూలై 23**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో స్వామివారి నిత్య అన్న ప్రసాదమునకు లలితనగర్ విశాఖపట్నం కు చెందిన వారణాసి మణికంఠ కుమారి, వారణాసి లలిత సంతోషి అన్న ప్రసాదమునకు ఒక్కలక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు నగదు రూపంలో పిఆర్ఓ ఆఫీస్ నందుగల డోనార్ కౌంటర్లో నగదు రూపంలో చెల్లించారు. ఇందు పై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 27వ తారీఖున తమ తల్లిదండ్రులు ప్రమీల శ్రీనివాస్ అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. వీరికి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులు వేద ఆశీర్వచనమిచ్చి ఆలయ పర్యవేక్షణ



అధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## పోక్సో కోర్టు, కఠిన కారాగార శిక్ష

**మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడిన ఏలూరి శ్రీను అలియాస్ గజిని**




**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 23**

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.17,00 0/- జరిమానా విధించిన కోర్టు.భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో, ముద్దాయి అయిన ఏలూ రి శ్రీను గజనీకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.17,000,జరిమానా మరియు ప్రభుత్వ ము నుండి బాధితురాలికి రూ.4,00, 000, పరిహారం చెల్లించాలని సంచలన తీర్పు వెలువ రించిన గౌరవ పోక్సో కోర్టు. ముద్ధాయి లకి శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులకు డా. ఏ. శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరి యు అదనపు జిల్లా మేజిస్ట్రే ట్ ఈ సందర్భంగా అభినందించారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికిన అరకు ఎంపీ దంపతులు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 23**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ శ్రేణులపై జరుగుతున్న భౌతిక దాడులు,హత్యలు అహింసపై ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన ధర్నాకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం ధర్నాలో పాల్గొనేందుకు ఢిల్లీ విచ్చేసిన జగన్మోహన్ రెడ్డికి ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజ రాణి,ఆమె భర్త వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## నిత్యం అందుబాటులో ఆధార్ సేవలు

**ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో లాలం సీతయ్య**



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 23**

ఆధార్ కేంద్రాల నిర్వహకులు నిత్యం ప్రజలకుఅందుబాటులో ఉంటూ ఆధార్ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం లో నిర్వహించబడుతున్న మొబైల్ ఆధార్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆధార్ కోసం వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా వ్యవహరించాలని కోరారు. అలాగే ప్రజలు కూడా ఆధార్ కేంద్రాల సేవలను సద్వినియోగపర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మళ్లీ మొదలవుతున్న కండ్ల కలకలా బెడద..



స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ చింతపల్లి, గూడెం కొత్తవీధి,
పెన్ పవర్,జులై 23

అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో కండ్ల కలకలు బెడద మళ్ళీ మొదలైంది. వివరాల్లోకి వెళితే.. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా స్థానిక చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో గల దృష్టి ఐ కేర్ నందు ఒకే పాఠశాలకు చెందిన ఐదుగురు గిరిజన విద్యార్థినిలు కండ్ల కలకలతో బాధపడుతూ వచ్చారు. దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్



కన్సల్టెంట్ ఆప్టోమెట్రిస్ట్ గాలి జగన్ వీరి కళ్ళను పరీక్షించి,మందులు రాసి పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు.గత సంవత్సరం చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేరోజు 76 మంది విద్యార్థులకు కండ్ల కలకలు సోకి ఇబ్బంది పడ్డ విషయాన్ని గాలి జగన్ గుర్తు చేశారు. మారుతున్న వాతావరణం వలన కలిగే ఈ కండ్లకలక చాలా సర్వసాధారణం అని, చేతులు, కళ్ళు తరచూ శుభ్రపరచుకుంటూ తగు జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుంది అన్నారు.వ్యాధి సోకిన వారు, వారి వస్తువులను అనగా సబ్బు, తువ్వాలు లాంటివి ఇతరులకు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలి, కంటి వాపు, నొప్పి, ఎక్కువగా దురద ఉన్నట్లయితే వెంటనే తమ దగ్గరలో ఉన్న వైద్యులను సంప్రదించాలని దృష్టి ఐ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు కన్సల్టెంట్ అప్టోమెట్రిస్ట్ గాలి జగన్ కోరారు.పాడేరు ఐటీడీఏ సహకారంతో ఏర్పరచిన దృష్టి ఐ కేర్ నందు నాలుగు మండలాలైన గూడెం కొత్త వీధి, కొయ్యూరు, చింతపల్లి మరియు జి మాడుగుల నుండి అనేకమంది గిరిజనులు తమ కంటి పరీక్షలు నిమిత్తము ఏరియా ఆసుపత్రిలో నిత్యంవస్తున్నారు. వీరికి అనుభవజ్ఞుడైన గాలి జగన్ తగు రీతిగా వైద్యం అందిస్తూ గత ఐదు ఆరు సంవత్సరాలు, ఇక్కడ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆసుపత్రిలో రాలేని, వృద్ధులు మరియు వికలాంగుల కొరకు మూడు సంవత్సరాల క్రితం నుంచి దృష్టి ఐ కేర్ వారు 7013407421 అను టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పరిచారు. 65000 మందికి ఓపి చూసి, 1200 మందికి ఐటీడీఏ పాడేరు వారి సహకారంతో ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేసి, 1500 మందిని ఉచిత శస్త్ర చికిత్సలు చేయిపించి అనేక మంది కి బాసటగా నిలుస్తున్నారు.

## మంప అదనపు ఎస్సై దేవుడు బదిలీ

కొయ్యూరుపెన్ పవర్ జూలై 23



మండలంలోని మంప అదనపు ఎస్సైగా పనిచేస్తున్న దేవుడు పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ అయినట్టు తెలిసింది. సార్వత్రికల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మంప పోలీస్ స్టేషన్ కు దేవుడు అదనపు ఎస్ఐగా ఏడు నెలల క్రితం నియమితుల య్యారు. ఈ ఏడు నెలల పాటు ఉత్తమ పనితీరు కనబరిచిన దేవుడు అకస్మాత్తుగా బదిలీ కావడంపై స్థానికులు కొత్త విచారం వ్యక్తం చేస్తున్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి స్థానికంగా పనిచేసిన దేవుడు ఇక్కడ ప్రజలకు అందరికీ సుపరిచితమే. అదనపు ఎస్ఐ గా కూడా ఇదే ఏరియాలో పనిచేసి అందరి మన్ననలు పొందిన దేవుడు మరికొంత కాలం పాటు స్థానికంగా ఉంటే మంచిదని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నపాక నేలపాలు...

## బ్రతుకు వర్షం పాలు..

### ఓ నిరుపేద వృద్ధురాలి దయనీయ పరిస్థితి...

గూడెం కొత్తవీధి,
పెన్ పవర్, జులై 23



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయితీ ఏబులం గ్రామానికి చెందిన కంకిపాటి నారాయణమ్మ తల దాచుకుంటున్న పాక గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నేలమట్టం అయ్యింది. పాపం వృద్ధురాలు నివసించడానికి మరో చోటు లేక నేలమట్టమైన పాక వద్దనే వంటావార్పు చేసుకుని జీవిస్తుంది. ఇది చూసిన కొందరు స్థానిక యువకులు చలించిపోయి నేలమట్టమైన పాకను కొంతవరకు సరి చేసినట్లు తెలిసింది. ఒంటరి వృద్ధురాలైన ఈ అభాగ్యురాలికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని స్థానిక యువకులు కోరుతున్నారు.

## మహాకవి దాశరథి 99వ జయంతి

చింతపల్లి జులై 23 పెన్ పవర్

దాశరథి కృష్ణమాచార్యుల 99 జయంతిని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలుగు అధ్యాపకుడు ఎం నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎం విజయభారతి, వైస్ ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస పాత్రుడు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దాశరథి జీవిత విశేషాలను వారు వివరించారు. దీనిలో భాగంగా పాతికేళ్ల వయస్సుకే మహాకవిగా దాశరథి కీర్తి గడించారని, ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలనే తత్వమే అతడిను మహనీయుని చేసిందని, నిజాం పాలకుల చేతిలో స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్న తెలంగాణా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి నిజాం పాలనపై అక్షర శరాలు సందించి ధిక్కార స్వరం వినిపించిన ఉద్యమ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్యులని అన్నారు . 'ఓ నిజాం పిశాచమా.. కానరాడు.. నిన్ను బోలిన రాజు మాకెన్నడేని, నా తెలంగాణ కోటిరతనాల వీణ' అని ఎలుగెత్తి ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు దాశరథి అని విద్యార్థులకు వివరించారు. ఇలాంటి మహనీయుని స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గ్రహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



## నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. కమీషనర్ కార్యాలయం నందు గల డిపోను సందర్శన





విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 23

మంగళవారం డిపో ను సందర్శించిన సీ.పీ అన్ని సెక్షన్లను నిశితంగా పరిశీలించారు, ప్రతీ సెక్షన్ నందు సిబ్బంది ఏయే విధులు నిర్వహి స్తున్నది స్వయముగా పరిశీలించారు, రికార్డు లను భద్రపరుస్తున్న విధానం గమనించారు, ఆడిట్ ఏ విభాగం, ఆడిట్ బి విభాగం, హోం గార్డు విభాగం, జనరల్ విభాగం, ఆడిట్ పి విభాగం లలో అన్ని రిజిస్టర్లు పరిశీలించి , ఎల్ల వేళలా రిజిస్టర్లు అప్డేట్గా ఉండాలని ఆదేశించా రు. డిపో స్టాఫ్ వినియోగిస్తున్న మరుగు దొడ్లు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకో వాలనీ తెలిపారు, పెండింగ్ వర్క్ ఉండరాదని, ఏ రోజుకారోజు సెక్షన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశాలు జారీచేశారు.సిబ్బందితో మాట్లాడు తూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడి గారు, సిబ్బంది తెలిపిన కొన్ని సమ స్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు. అదేవిధముగా సిబ్బందికి కుటుంబపరము గా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, చర్యలు తీసుకోవాలని తెలిపారు, విధులలో ఎటువంటి అలసత్వం వహించినా, అధికార దుర్వినియో గానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతా యనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాద ని సి.పి ఈ సందర్భముగా తెలియజేశారు.

## ఏ.పీ.కి కేంద్రం మొండి చేయి
## మరోసారి మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం: సిపిఐ

విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 23

మంగళవారం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఐ విమర్శించింది. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ శ్రేణులు విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వా రం వద్ద మంగళవారం సాయింత్రం నిరసన నిర్వహించారు.ఈ సంద ర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు మాట్లాడుతూ 47.65 లక్షల కోట్లు అంచనా తో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు కేటాయిం చినట్టు చెబుతున్నా అది నమ్మశక్యం కాదని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యమైన పోలవరం కోసం ఒక రూపాయ కేటాయింపు లేదని మండి పడ్డారు.2019 ఎన్నికలు ప్రచారం సందర్భంగా విశాఖలోనే స్వయంగా ప్రధానమంత్రి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటన నేటికి కార్యరూ పం దాల్చలేదని ఈ బడ్జెట్ లో కూడా నిధులు, విధులు ప్రకటన చెయ్యకపోవడం అన్యాయ మని పేర్కొన్నారు.విశాఖపట్నం ఉ క్కు కర్మాగా రం ప్రైవేట్ పరం కాకుండా కాపాడు తామనిగా ని, సైల్ లో విలీనం చేస్తామనిగాని ప్రకటించకపో వడం మరోసారి ఆంధ్రప్రదేశ్ ని ముఖ్యంగా ఉత్త రాంధ్రని మోసం చెయ్యడమేన ని విమర్శించారుత్వరలో బీహార్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్ తదితరరాష్ట్రాల్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాటాన్నారు.విభజన హామీలు అమ లు చేస్తామని అనడమే తప్ప పోలవరం ప్రాజెక్టు కు నిధులు ఎంత ఇస్తారు ఎప్పటిలోగా పూర్తి




చేస్తా రు అనే స్పష్టత లేద న్నారు.వెనుకబడిన ఉత్త రాంధ్ర, రాయల సీమ జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకుంటామ ని హామీలు మరొకసారి మభ్యపెట్టాలని చూస్తు న్నారని అన్నారు. కేంద్రం చేసిన ఈ ద్రోహనికి మన రాష్ట్ర ప్రభుత్వం గట్టి గా స్పందించాలని డిమాండు చేశారు.ఇకమీదట ఎవరైనా 15 ఏళ్ళు దాటిన స్థిరాస్తులు అమ్మితే 12.5 శాతం పన్నులు చెల్లించాలని కొత్తగా పెట్టా రని, ఆదా యపన్ను మినహాయింపు 6లక్షలు నుండి 3 లక్షలకు తగ్గించారని ఇది పేద మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టమని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవ ర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్, ఆర్ శ్రీనివాసరావు నాయకులు జె డి నాయుడు, ఎన్ నాగభూ షణం, వై రాంబాబు, ఎన్ శ్రీనివాస్, సీహెచ్ కాసుబాబు, ఎ ఆదినారాయణ, ఎం శ్రీనివాస రావు, కె తిరుపతిరావు, వి నల్లయ్య తదితరు లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్పపీడన ప్రభావం, సచివాలయ, వైద్య శాఖ ఉద్యోగులు
## ప్రజలకు అందుబాటులో ఉండాలి -ఎంపీపీ అనూష దేవి



చింతపల్లి జులై 23 పెన్ పవర్

నైరుతి రుతుపవనాలకు తోడు అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అదే క్రమంలో సచివాలయ, వైద్య శాఖ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు అల్పపీడన ప్రభావంతో మరో వారం రోజులకు పైగా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు పొంగిపొర్లడమే గాక పంట పొలాలన్నీ జలమయమై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. రైతులు సకాలంలో వరి నాట్లు వేయడానికి ఉపక్రమించినప్పటికీ తుఫాను కారణంగా పంట పొలాలలో అధికంగా నీరు చేరడంతో కొంతమంది రైతులకు నాట్లు వేసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ శాఖ అధికారులు గిరి రైతులకు తగు సూచనలు, సలహాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన గృహాలు, పంట నష్టాలపై సంబంధిత శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆమె సూచించారు. తుఫాను కారణంగా మురుగు కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోవడం వలన దోమలు వ్యాప్తి చెందడం, తద్వారా వ్యాధులు ప్రబలడం, రహదారులలో చేరిన బురద కారణంగా ప్రమాదాలు సంభవించడం జరుగుతుందన్నారు. ఇటువంటి సమయంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వర్షపు నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో దోమల నివారణకు గంబుషియా చేపలను వదలాలని సూచించారు. అదేవిధంగా వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు వైద్యశాఖ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా పలు గ్రామాలలో వర్షపు నీరు పోయే మార్గం లేక గృహాలన్నీ జలదిగ్బంధంలో ఉన్నాయన్నారు. ఇటువంటి తరుణంలో త్రాగునీటి జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలంతా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడిగా ఉన్న పదార్థాలను మాత్రమే భుజించాలని, చిన్నపాటి రుగ్మతలు ప్రబలితే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జీ కే వీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి లు ఉన్నారు.

## అడల్ట్ బి.సి.జి.వాక్సిన్, సెషన్ ప్లానింగ్

### వాంబే కోలని పట్టణ ఆరోగ్య కేంద్రము సందర్శిం చిన డా.పి.జగదీశ్వర రావు



విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 23

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు వాంబే కోలని పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, అడల్ట్ బి.సి.జి.వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అదేవిదంగా ఎనిమియా మీద ఏ.ఎన్. ఎం. ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్న్లు లబ్దిదా రులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్ర లు అందచేయాలని తెలియచేసారు. తదుపరి ఏ.ఎన్.ఎం.ఎస్ ఆశా కార్యకర్తల కు, వైద్యాధికా రులకు సాదారణ ప్రసవాలు జరిగేలా చూడా లని, సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాల ని, ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విధిగా వెయ్యాలని, ఓపి రిజిస్టర్ లను రెగ్యులర్ గా మైంటైన్ చేయా లని, స్టాప్ డయేరియా ప్రోగ్రాం మీద ప్రజలంద రకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఈ వర్షాకాలం లో కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలియచేసారు. ఈ సందర్శన లో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యు లు, సిబ్బంది మరియు నాగభూషణం ఎం.పీ హెచ్వో పాల్గొన్నారు.

## ఈ.వీ.ఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 23

చినగదిలి పరిధిలో ఉన్న ఈ.వీ.ఎం. గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశా రు. నెలవారీ తనిఖీలో భాగంగా మంగళవారం ఉదయం వివిధ పార్టీల ప్రతినిధులు, స్థానిక అధికారులతో కలిసి గోదాములను సందర్శిం చారు. అక్కడ పరిస్థితిని గమనించారు. సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. భద్రతా పరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని, అప్ర మత్తంగా ఉండాలని అక్కడి అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడ లాగ్ బుక్ లో సంతకం చేశారు. ఆయన వెంట వివిధ పార్టీల నేతలు, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎలక్షన్ సెల్ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి పై రిటైర్డ్ ఐ.ఎ.యస్ అధికారి.పి.వి.రమేష్ ప్రసంగం

### జన చైతన్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీ

విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 23

జన చైతన్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీ ఆదివారం ఉదయం 10:30 గంటలకు విశాఖపట్నం లోని హోటల్ దస్ పల్లా నివేదిక హాలులో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి - తక్షణ కర్తవ్యాలు అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గా, ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా పనిచేసిన డాక్టర్ పి.వి. రమేష్ ప్రసంగిస్తారని ఆ సభను జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ అధ్యక్షులు వి. లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహిస్తారని ఒక ప్రకటనలో ఆంధ్ర విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రం పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. హరిప్రకాష్ తెలిపారు. ప్రపంచంలోని దాదాపు పది దేశాలలో వివిధ ఉన్నత పదవులలో పనిచేసిన డాక్టర్ పి.వి.రమేష్ ఆయా దేశాల అభివృద్ధి కోణాలను వివరిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర విభజన సమయంలో రి ఆర్గనైజింగ్ కమిటీకి సెక్రటరీ గాను, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ సెక్రటరీగా పనిచేసిన అనుభవాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తక్షణం చేపట్టిన చర్యలను గూర్చి వివరిస్తారన్నారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిని కోరుకునే మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఈ సభకు హాజరై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తగిన సూచనలు,సలహాలు ఇవ్వవలసిందిగా ప్రొఫెసర్ పి. హరిప్రకాష్ తెలిపారు.



## కీ.శే: శ్రీ. పెదిరెడ్ల నాగేశ్వరావు టీవీ5 విలేఖరి 2వ వర్ధంతి





**చింతపల్లి జులై 23 పెన్ పవర్**

చింతపల్లి టీవీ 5 విలేఖరిగా పనిచేస్తూ అకాల మరణంతో, రెండవ వర్ధంతి సందర్భంగా వారి తనయులు పెదిరెడ్ల గౌతమ్ నరేంద్ర మహర్షి, పెదిరెడ్ల జస్వంత్ నరేంద్ర మహర్షి మరియు కుటుంబ సభ్యులతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతపల్లి లో ఉన్న లెని చైల్డ్ హుమ్ లో పిల్లలకు భోజనం పెట్టడం జరిగింది మరియు చవటపాడు గ్రామంలో బియ్యము, ఇంకా వారి తండ్రి జ్ఞాపకార్ధంగా స్టీల్ గిన్నెలు పంచడం జరిగింది మరియు చింతపల్లి ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంచడం జరిగింది.

## అనాథ మృత దేహంనకు అంత్య క్రియలు..

### నిర్వహించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 23**

జీవీఎంసీ 90వ వార్డులోని అనాథ మృత దేహంనకు అంత్య క్రియలు కార్పొరేటర్ బొమ్మిడి రమణ నిర్వహించారు. ఎన్ఏడి జంక్షన్, హైవే బస్ స్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి శనివారం సాయంత్రం నాలూన్నర గంటలకు చనిపోగా స్థానిక పోలీసులు దర్యాప్తు చేసి, పత్రికలో ప్రచురించిన తర్వాత ఎవరు రాక పోవటంతో అనాథగా నిర్ణయించి, పోస్ట్ మార్టం నిర్వహించి, అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. బుచ్చిరాజుపాలెం స్మశాన వాటికలో సంప్రదాయముగా అంత్యక్రియలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ లోవ రాజు, గోపీ, పోతల సతీష్, రామకృష్ణ, నరసింహ, సత్యనారాయణ, బలిరెడ్డి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండ- గుమ్మరేవుల రహదారి మధ్యలో భారీ వృక్షం కూలి రాకపోకలకు అంతరాయం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ నుండి గుమ్మురేవుల వెళ్లే రహదారి మధ్యలో వర్తండపాడు సాధుపాకలు వద్ద గత నాలుగైదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా నేల కూలింది.దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



# ఒక వ్రతంలా తీసిన చిత్రం కళ్ళు -దర్శకుడు ఎం వీ రఘు







**విశాఖ సిటీ,పెన్ పవర్, జులై 23**

స్వాతి ముత్యం సినిమా వచ్చిన సమయంలో కళ్ళు సినిమా తీశాం అన్నారు. మిగిలిన భాషల్లో సినిమాలకు అవార్డులు వస్తున్న నేపథ్యంలో కళ్ళ సినిమా తీశాం అన్నారు. స్టార్ మేకర్ సత్యానంద్ విశాఖలో పరిచయం అయ్యారు. ఆర్ట్ ఫిలిం అంటే అంటరాని సినిమా గా ప్రాచుర్యంలో వుంది. గొల్ల పూడి మారుతి రావు నాటికను కళ్ళు సినిమా తీశాం అన్నారు. ఈ సినిమాకు ఎస్ పీ బాల సుబ్రహ్మణ్యం వీనుల విందుగా సంగీతం అందించారు అన్నారు. సిరి వెన్నెల పాటలు సినిమాకి హైలైట్ గా నిలిచాయి అన్నారు. ఆయన ఒక పాట కూడా పాడారు. ఒక వ్రతం మాదిరిగా కళ్ళు సినిమా తీశాం అన్నారు. విశాఖలో ఎంతో మంది వ్యక్తులు సహకారంతో సినిమా పూర్తి చేశాం. ఆదరణ మించిన రివార్డులు లేవు అని ఆనందం వ్యక్తం చేశారు. రంగ సాయి ప్రతినిధి ఎన్.నాగేశ్వర రావు మాట్లాడుతూ,కళ్ళు సిని మా తీసి 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయంలో కళ్ళు సినిమా ప్రదర్శన, కళాకారులు ఆత్మీయ సమావేశం మంగళ వారం జరిగింది. నాటికను సినిమాగా తీశారు అని గుర్తు చేశారు. ఇది ప్రముఖ నటుడు గొల్లపూడి రచన అన్నారు. రూ.10 లక్షలతో సినిమా తీశారు. పలు అవార్డు లు వచ్చాయి అన్నారు. మాటలు ఎం వీ ఎస్ హరనాధరావు రాశారు అని పేర్కొన్నారు. రంగ సాయి మీడియా అధినేత బాదం గిర్ సాయి మాట్లాడుతూ, దర్శకుడు రఘు సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు అన్నారు. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరా వు మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమలో కళ్ళు చిర స్థాయి గా నిలిచి ఉంటుంది అన్నా రు. ఈ సినిమాకు 24 అవార్డులు వచ్చాయి అన్నారు. ఇందులో దర్శకుడికి 11 అవార్డులు రావడం విశేషం అన్నారు. మెగా స్టార్ చిరంజీవి ఇందులో ఒక పాత్రకు డబ్బింగ్ చెప్పారు అని గుర్తు చేశారు. 1988 లో విడుదల అయ్యి వంద రోజులు ఆడింది అని పేర్కొన్నారు. ఘంట శాల గానావధాని రహమతుల్ల మాట్లాడుతూ, ఇది ఒక ప్రయోగాత్మక సినిమా అన్నారు. ఈ సిని మాతో కళ్ళు చిదంబరం గొప్ప నటునిగా ఎది గారు అన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ, కళ్ళు సినిమా చిరస్థాయిగా నిలిచిపోయే సినిమా అని కొని యాడారు. దర్శకుడు రఘు విశాఖలో స్థిర నివాసం వుంటాను అని ప్రకటించడం విశేషం అన్నారు. విశాఖలో తక్కువ బడ్జెట్ లో సిని మాలు తీయవచ్చు అన్నారు. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీయాలి అని కోరా రు. కళ్ళు చిదంబరం కుమారుడు రామ కృష్ణ మాట్లాడుతూ, తన తండ్రి ఇంటి పేరు ఈ సిని మా కళ్ళు స్థిర పడింది అన్నారు. తొలి సినిమాకే అవార్డులు రావడం విశేషం అన్నారు.తన తండ్రి 300 సినిమాలు చేశారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకుడు బొలి శెట్టి సత్యనారాయణ, మేడా మస్తాన్ రెడ్డి రంగ సాయి సభ్యులు, డొనాల్డ్ డక్ నాగేశ్వర రావు, ప్రేక్షకులు పాల్గొన్నారు. అనంతరం దర్శకుడు రఘును శాలువా, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు.

# గ్రేట్-5 కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించాలి

## రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో గ్రేడ్-5 కార్యదర్శులకు చెక్ పవర్ ఉంది

### దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 23**



అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు డివిజన్లో పనిచేస్తున్న గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీకి చెందిన సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మీడియాతో మాట్లాడారు. అల్లూరి జిల్లాలో గత వైసిపి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులను నియమించినప్పటికీ వారికి డిడిఓ అధికారాలు కల్పించకపోవడంతో పంచాయితీల్లో సాధారణ పనుల సమస్య పరిష్కారం, పూర్తిస్థాయిలో తమ విధులు నిర్వర్తించలేకపోతున్నారని తెలిపారు.పంచాయతీల్లో తక్షణమే చేయాల్సినవి ఎమర్జెన్సీ పనులను ఎటువంటి అధికారాలు లేక గ్రేడ్ 5 కార్యదర్శులు చేపట్టలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. క్లస్టర్ విధానంలో మూడు లేదా నాలుగు పంచాయతీలకు ఒక డి డి ఓ కార్యదర్శులను నియమించారు. వారు అన్ని పంచాయతీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. అదే గ్రేడ్ -5కార్యదర్శిలకు అధికారాలు ఉంటే సకాలంలో సమస్య పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని, స్థానికంగా తలెత్తిన సాధారణ పనులు త్వరగా పరిష్కారం అవుతాయని బుజ్జి బాబు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇదే సమస్యపై జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో గ్రేడ్ 5 కార్యదర్శులకు డిడిఓ అధికారాలు కల్పించినప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్లో నేటికీ ఆ జీవోను అమలు చేయలేదని, దీనిపై జిల్లా కలెక్టర్, పి ఓ, సంబంధిత ఉన్నత అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి గ్రేడ్ 5 కార్యదర్శులకు డిడిఓ సెక్రెటరీగా చెక్ పవర్ ఇవ్వాలని కోరారు.అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పంచాయితీలో శానిటేషన్, తాగునీరు సౌకర్యం, ఇతర అత్యవసర పనులు ముమ్మరంగా చేస్తున్నప్పటికీ వీటిపై ఎక్కడో ఉన్న డిడిఓ స్థాయి కార్యదర్శులకు తెలియజేసి గ్రామాల్లో పనులు చేయించడం పట్ల ఆలస్యంతో పాటు సకాలంలో నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల మండలమైన జీకే వీధి మండలంలోని 16 పంచాయితీల సర్పంచులు గ్రేడ్ 5 కార్యదర్శులకు డి డి వో అధికారాలు కల్పించాలని కోరుతున్నారని బుజ్జి బాబు తెలిపారు.

# ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.

## చింతపల్లి సర్పంచ్ పుష్పలత

**చింతపల్లి జులై 23 పెన్ పవర్**

ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని పంచాయతీలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ కొరకు పంచాయతీ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం పంచాయతీ పరిధిలోని సచివాలయం - %।% లో 23, 24 తేదీలలో తాత్కాలిక





ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో 25వ తేదీన సచివాలయం - లో, 26, 27 తేదీలలో సచివాలయం - %॥% లో ఆధార్ తాత్కాలిక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆధార్ లలో తప్పొప్పులు, అప్డేట్, ఇతర ఆధార్ అవసరాల కొరకు ఆయా తేదీలలో, ఆయా సచివాలయాలలో సంప్రదించి, ఆ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## నగర మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ నూతన కమిషనర్





**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 23**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. సంపత్ కుమార్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పి సంపత్ కుమార్ విశాఖ నగర అభివృద్ధికి సహకరించి, నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు.

## ఎం. మాకవరం పనసలపాడులలో ముమ్మరంగా ఫాంగింగ్



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 23**

మండలంలోని దోమల నివారణ లో భాగంగా ఎం .మాకవరం, పనసలపాడు,పిట్టచలం, నడింపాలెం గ్రామాల ల్లో ఫాంగింగ్ స్ప్రేయింగ్ నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ కోడా చింతల్లి రాజబాబు కార్యదర్శి అరుణ ఇంగినిరింగ్ అసిస్టెంట్ పవన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయింత్రం ఆటో తో గ్రామాల్లో ముమ్మరంగా ఫాంగింగ్ నిర్వహించారు. నాలుగు రోజులు గా కురిసిన తుఫాన్ వర్షాలతో పాటు నీరు నిల్వ దేరి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు గా దోమల నివారణ కై ఫాగింగ్ చేపడుతున్నట్టు వారు తెలిపారు. అలాగే ఎం మాకవరం, నడిం పాలెం,పిట్టాచలం పనసలపాడు గ్రామాల్లో ఈ ఫాంగింగ్ నిర్వహించినట్టు తెలిపారు.

## అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

### చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయ భారతి




**చింతపల్లి జులై 23 పెన్ పవర్**

చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ ప్రతిపాదికన జువాలజీ, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్ అలాగే కామర్స్ సబ్జెక్టులకు ఒకరు చొప్పున(నాన్ సాంక్షన్) అతిధి అధ్యాపకుల పోస్టులకు పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ డిగ్రీలో 55% మార్కుల ఉత్తీర్ణతతో పాటు సెట్, నెట్, పీహెచ్డీ కలిగి ఉన్న అర్హులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థలు ఈనెల 24 వ తేదీన కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైన తెలిపిన సబ్జెక్టుల ఇన్చార్జులు డాక్టర్ ఎం. శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ వి. రమణ, శ్రీమతి పావని, డాక్టర్ కేజియా పాల్గొన్నారు.

# నేషనల్ హైవే నిర్మాణంతో ఇళ్లలో చేరిన వరద నీరు

# పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 23**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస గ్రామంలో నేషనల్ హైవే నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. అయితే అధికారుల నిర్లక్ష్యం వలన విచ్చలవిడిగా మట్టిని తీసి వదిలేయడంతో పెదవలస మెయిన్ సెంటర్ దగ్గర పలువురు ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. వనపల హరిప్రసాద్ యొక్క ఇంటి లోపల వరద నీరు చేరడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. హైవే అధికారులు స్పందించి గృహాలలోనికి నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## లోతేరు పాఠశాలలో మెగా మెడికల్ క్యాంప్





**అరకులోయ పెన్ పవర్ 23**

అరకులోయ నియోజకవర్గం మండలంలోని లోతేరు పంచాయితీ కేంద్ర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో అరకులోయ వైద్య విద్య ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో మంగళవారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గ్రామాలలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల సర్వేలో భాగంగా లోతేరు ఆశ్రమ పాఠశాలలో పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను వైద్య బృందం పరిశీలించారు,వివిధ చర్మ సమస్యలు గురించి విద్యార్థులకు తనిఖీలు నిర్వహించారు, అవసరమైన వారికి వైద్యం నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారని, ఆయన తెలిపారు,వ్యాధులు రాకుండా తీసోకోవలిసిన తాగు జాగ్రత్తల పై పాఠశాల విద్యర్థులకు వైద్య బృందం చేత అవగాహనా పరిచారని ఆయన తెలిపారు,రక్త హీనత, సిఖేల్ సెల్, ఎనీమియా పరీక్షలు నిర్వాంచారరని , ఆయన తెలిపారు,ఈ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో గన్నెల పీహెచ్, డాక్టర్ జెకె నాయుడు, ఎంఓ, ఎంత అసిస్టెంట్లు, దొన్ను, రోజారాణి, ఏఎన్ఎం, రమ్య, పెంటమ్మ, ఏ ఎస్ ఎస్ ఏ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో నేలకొరిగిన భారీ వృక్షం

**కూలిన విద్యుత్ స్తంభం.ధ్వంసమైన కారు**

**రహదారిపై కూలిపోయిన భారీ వృక్షం**





**విశాఖ సిటీ,పెన్ పవర్, జూలై 23**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మర్రిపాలెం ఆర. అండ్. బి జంక్షన్ శ్రీరామనగర్ కాలనీలో సుమారు 40 సంవత్సరముల పై బడిన భారీ వృక్షం నేలకొరిగింది. ఈచెట్టు పక్కనున్న ఇళ్ల వారు భయంతో బయటికి పరుగు తీశారు.కూలి న చెట్టు పక్కనే ఉన్న ఇంటి ప్రహారీ, విద్యుత్ స్తంభం కూలిపోయింది. అక్కడే పార్కు చేసిన కారు పూర్తిగా ధ్వంసమయింది. మరియు వృక్షం పక్కన ఉన్న షేడ్ సగం పైగా విరిగిపోవ డం జరిగింది ఈ విషయం తెలుసుకున్న టీ.డీ.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాస రావు, బీ.జే.పీ మండల అధ్యక్షుడు కాళ్ళ ఆది బాబు, గోపాలరావు అధికారులతో మాట్లాడి చెట్టు తొలగింపు చర్యలు చేపట్టారు. వృక్షం పెద్దదికావడంతో సాయంత్రం వరకు తొలగింపు పనులు సాగాయి. ట్రాన్స్కో సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరించే పనులు చేపట్టారు. అలాగే నష్టపోయిన బాధితల కు తాగు న్యా యం చేయాలని కోరారు.

## హైవే రోడ్డు నిర్వాహకులు వల్లే జయవర్ధన్ గల్లంతు

# బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 23**

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న వంతెనలు కారణంగానే రీమల జయవర్ధన్ గల్లంతు అయ్యారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలంలో పెద్ద మాకవరం, రామరాజుపాలెం గ్రామాల్లో నూతన వంతెనలు నిర్మాణం చేపట్టడంతో తాత్కాలిక వంతెనలును జాతీయ రహదారి నిర్మాణ సంస్థ నిర్వాహకులు ఏర్పాటు చేశారు అయితే అవి ఏర్పాటు చేసేటప్పుడే కొండ కాలువలు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుందని కావున తాత్కాలంగా నిర్మించే వంతెనలు పటిష్టంగా ఉండాలని చెప్పినప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు నాసిరకంగా తాత్కాలిక వంతెనలునిర్మించడంతో తుఫాను కారణంగా వచ్చిన భారీవర్షాలకు అవి కొట్టుకుపోవడంతో ఇతర గ్రామాలకు రహదారులు లేకపోవడంతో రీమల జయవర్ధన్ అనే యువకుడు కత్తిరాల లొద్ది గ్రామం మీదగా స్వగ్రామం శరభన్నపాలెం చేరుకునేందుకు ప్రయత్నించాడన్నారు. అయితే ఆదివారం సాయంత్రం నుంచి నేటి వరకు ఆ కాలువల్లోనూ మరెఎక్కడ అతని ఆచూకీ కనిపించలేదని అతని యొక్క సెల్ ఫోన్ మాత్రం కాలువ పక్కన దొరకడంతో కాలువలో కొట్టుకపోయి ఉంటాడని భావిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. వీటి అన్నిటికీ కారణం తాత్కాలిక వంతెనను పటిష్టంగా లేకపోవడం ప్రధాన కారణం అని గతంలో కూడా ఇదే ప్రాంతంలో టాక్టర్ తిరగబడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూడా చోటుచేసుకుందన్నారు. ఇప్పటికైనా వంతెనలు సకాలంలో పూర్తి అయ్యేవిధంగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టే గుత్తేదారులు చర్యలు తీసుకోవాలని శరభన్నపాలెం. నడింపాలెం బట్ట పనుకుల వెలగల పాలెం పంచాయతీల సర్పంచ్ లు తో పాటు రాజకీయ నాయకులతో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని కుటుంబ సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు తెలియజేశారు.

## కించాయిపుట్టు, కరిముఖీపుట్టు పంచాయతీలలో రైతుల పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు డాక్టర్ తేజశ్వర రావు, డాక్టర్ ప్రదీప్

**-మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ శ్రీనివాస్**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 23**

ముంచంగిపుట్టు మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు పండించిన పంటలను ముంచంగిపుట్టు మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ తేజశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏరువాక కేంద్రం పాడేరు నుండి శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్, డాక్టర్ తేజేశ్వరరావు మండలంలో గల కర్రిముఖీపుట్టు, కించాయిపుట్టు పంచాయతీల పరిధిలో గల గ్రామాలలో పర్యటించి రైతులు పండించిన వరి, వేరుశనగ, మొక్కజొన్న వంటి పంటలు నీటిలో మునిగిపోయిన వాటిన పరిశీలించారన్నారు. ఇప్పటి వరకు 25 గ్రామాలలో 280 హెక్టర్ల మేరకు పంట గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం భారీ వర్షం కురుస్తుండడంతో వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత పూర్తిస్థాయిలో సర్వే చేసి పరిశీలించి ఒక అంచనా వేయగలుగు తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం వ్యవసాయశాఖ సహాయక సిబ్బంది, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## విస్తృత జ్వరసర్వే చేపట్టిన గిద్దలూరు పట్టణ వైద్యాధికారి డాక్టర్. షరీఫ్



**గిద్దలూరు, పెన్ పవర్ జూలై 23**

ఇటివల కురిసిన వర్షాలకు జ్వరాలు విజృంభనను నివారించేందుకు స్థానిక అర్బన్ కాలనీలో ఎస్.టి.కాలనీలో దోమల నివారణ చర్యలను గిద్దలూరు పట్టణ వైద్యాధికారి స్వయంగా మంగళవారం పర్యవేక్షించారు. ఇంటింటా తిరిగి వారి ఆరోగ్య పరిస్థితి ' తాగునీటి నాణ్యతను పరిశీలించారు. వర్షపు నీరు నిలవ ఉన్న చోట దోమల నివారణ మందులు, స్ప్రే వేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరును' ఇంట్లో నీటిని ఎక్కువగా నిలువ ఉండకుండా చేయాలని చేతులు ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులను నివారించవచ్చని జ్వరాల పట్ల అజాగ్రత్త వహించవద్దని డయేరియా నుంచి కూడా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసారు. పట్టణంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన ముందుగా గిద్దలూరు పట్టణ వైద్య అధికారులు డా. షరీఫ్, డా. భార్గవ్ ల దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు



**దర్శి, పెన్ పవర్ జులై 23:**

పేస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ దర్శి మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు మద్దిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్ది శెట్టి శ్రీదర్ కి పేస్ విద్యాసంస్థల ఆధ్యాపకులు మరియు దర్శి ముండ్లమూరు మండలాల నాయకులు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ జూలై 23**

ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లా జాబితాలో చేర్చినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు డా. ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి, కందుల నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా ఎంతో గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి అన్నారు.

## కనిగిరి విద్యుత్ షాక్ ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి తీవ్ర దిగ్భ్రాంతి

**పెన్ పవర్, జులై 23 అద్దంకి**

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడులో విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో యువకులు చనిపోవడం తనను కలిచివేసిందని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకి ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం చెల్లిస్తామని, అన్ని విధాలా అండగా ఉంటామని ఇది శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com